

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 9


ముచ్చటగా మూడోసారి జనరల్ మహిళకు దక్కిన

# కోదాడ మున్సిపాలిటీ పీఠం

- రిజర్వేషన్ ఉన్న ఈసారైనా జనరల్ మహిళకు దక్కుద్దా,లేక బీసీ మహిళలనే వరిస్తుందా.
- చైర్మన్ తో పాటు అన్ని వార్డులకు రిజర్వేషన్లు ఖరారు.18 జనరల్,10 బీసీ, 5ఎస్ సి, రెండు ఎస్టి వార్డులుగా కేటాయింపు
- చైర్మన్ పీఠంతో పాటు ప్రతి వార్డుల్లోనూ కౌన్సిలర్ల కోసం పలువురు ఆశావాహులు
- రిజర్వేషన్లతో పలువురి ఆశావాహుల ఆశలు గల్లంతు. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నిర్ణయం పైనే అందరి చూపు
- ఆరు నెలల్లో పూర్తికానున్న కొత్త మున్సిపల్ కార్యాలయంలో అడుగుపెట్టే పాలకవర్గంపై ఉత్కంఠ






కోదాడ (మేజర్ న్యూస్ )

కోదాడ మున్సిపాలిటీ ఏర్పడ్డ నాటి నుండి రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో జనరల్ మహిళకి చైర్మన్ పీఠం కేటాయించినప్పటికీ రెండుసార్లు బీసీ మహిళలు ఆ పీఠంపై కూర్చున్నారు. కాగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియ లో మూడోసారి ముచ్చటగా జనరల్ మహిళ కె పీట దక్కింది.

రెండుసార్లు జనరల్ స్థానం నుండి బీసీ మహిళలు చైర్మన్ పదవి దక్కించుకున్నప్పటికీ ఈసారైనా జనరల్ మహిళకు అవకాశం లభిస్తుందా లేక మళ్ళీ బీసీ మహిళను వరిస్తుందా అనే దానిపై మున్సిపాలిటీ ప్రజలు చర్చించుకుంటున్నారు. చైర్మన్ పదవి ఎవరిని వివరించిన మంత్రి ఉత్తం,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నిర్ణయం పైనే అంత ఆధారపడి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎంతో ఉత్కంఠ గా ఎదురు చూస్తున్న రిజర్వేషన్లు రావడంతో కొన్ని వార్డులలోని ఆశావాహులకు అనుకూలంగా వచ్చిన, మరికొన్ని వార్డులలోని ఆశావాహులకు ఆశలు గల్లంత అయ్యాయి. మిగతా 2లో

నల్గొండ పట్టణాన్ని సూపర్

# స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా

- నల్గొండ పట్టణ అభివృద్ధి కోసం సుమారు 2000 కోట్లు ఖర్చు చేశా
- అవసరమైతే మరో 2000 కోట్లు తెచ్చేందుకు సిద్ధం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : నల్గొండ మున్సిపాలిటీ నగరపాలక సంస్థగా మారినందున నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో సుమారు 18.7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు మిగతా 2లో

# గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ మండలం లోని ముగ్ధమ్ నగర్ లో అగ్రికల్చర్ కాలేజీ కీ శంకుస్థాపన చేయు ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముగ్ధమ్ నగర్ లో 126.కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ శంకుస్థాపన చేయు శిలాఫలకం ప్రదేశాన్ని పరిశీలించి చదును చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా,మఠం పల్లి మండలం, మట్టపల్లి లక్ష్మి నరసింహ స్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మిగతా 2లో



# గ్రామాల అభివృద్ధికి దివిస్ కృషి

-శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్:పుర పరిధిలోని గ్రామాల అభివృద్ధికి దివిస్ పరిశ్రమ కృషి చేస్తునందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. మిగతా 2లో

## మునుగోడు...ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్




మునుగోడు,మేజర్ న్యూస్:ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని విజయ్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, భగత్ సింగ్, సామ్రాట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ సభ డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి కట్ట ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీల నెరవేర్చడంలో విఫలం అయిందని ఆరోపించారు.ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి లాంటి చాలా హామీలు ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అమలు చేయాలని, నిరుద్యోగ భృతి 4000 తక్షణమే అందించాలని, నిరుద్యోగులకు వడ్డీ లేని రుణాలను ఇవ్వాలని కోరారు.గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులను కేటాయించి గ్రామాల్లోని యువతను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో యువత డ్రగ్స్, గంజాయి, మద్యం అనేక అసాంఘిక కార్యక్రమాల వైపు వెళుతున్నారని అలా వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం యువతను క్రీడల వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని కోరారు. కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.అనంతరం క్రీస్తు శేషులు మేక కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యుల సహకారంతో సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,పగిళ్ల మధు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, వనం సంపత్, కుక్కల బాలస్వామి, సింగపంగా నరేష్, కుక్కల మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, పివిఎమ్ డివిజన్ కార్యదర్శి చికూరి బిక్షం,బొందు ముత్యాలు, చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ, గోస్కొండ శ్రీకాంత్, భయ్యా సురేష్, చేకూరి అరుణ్ సాగర్, కుక్కల కార్తీక్, నారగోని పవన్, వరికుప్పల వినయ్, పగిళ్ల సాయి తేజ, సింగపంగా మధుకర్, సింగపంగా దినేష్, ప్రదీప్, శ్రీకాంత్, శిరస్సు నవీన్, బొందు అనిల్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా విత్తే వరి పద్ధతి ద్వారా అధిక దిగుబడులు

### భారత వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డా. ఆర్. మహేందర్ కుమార్

గరిడేపల్లి మేజర్ న్యూస్ భారత వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్ఐఐఆర్ఆర్) ఎస్బీఐ ఫౌండేషన్ కార్యక్రమంలో భాగంగా నేరుగా విత్తిన వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమం ఈ రోజు కేవీకే గడ్డిపల్లిలో నిర్వహించారు. ఎస్బీఐ ఫౌండేషన్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం ద్వారా, భారత వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న “నేరుగా విత్తిన వరి విధానం ప్రాజెక్టు ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించి, వరి సాగును సుస్థిరంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భారత వరి పరిశోధనా సంస్థకు చెందిన డా. ఆర్. మహేందర్ కుమార్, అగ్రానమీ విభాగాధిపతి మరియు డా. సాయి ప్రసాద్, ప్లాంట్ బ్రిడింగ్ విభాగాధిపతి ముఖ్య ఉపన్యాసాలు .డా. ఆర్. మహేందర్ కుమార్ నెరుగు విత్తిన వరి సాగులో పాటించాల్సిన భూమి తయారీ, విత్తన మోతాదు, పోషకాల నిర్వహణ, కలుపు నియంత్రణ, నీటి యాజమాన్యం మరియు ఖర్చు తగ్గించే సాగు పద్ధతులపై రైతులకు వివరించారు.డా. సాయి ప్రసాద్ నెరుగు విత్తే వరికి అనుకూలమైన వరి రకాలు, వాటి లక్షణాలు, దిగుబడి సామర్థ్యం మరియు ప్రాంతానుకూలతపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రాజెక్టు ద్వారా నెరుగు విత్తే వరికి అనుకూలమైన ‘ధాన్60’ (–60) వరి విత్తనాన్ని రైతులకు




పంపిణీ చేయడంతో పాటు, పంట ప్రారంభ దశలో మంచి పెరుగుదల సాధించేందుకు ఉపయోగపడే హ్యూమిక్ యాసిడ్ గ్రాన్యూల్స్‌ను కూడా అందజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కేవీకే, గడ్డిపల్లి నుంచి శాస్త్రవేత్తలు డి. నరేష్ మరియు కిరణ్ కుమార్ పాల్గొనగా, అలాగే ఎస్బీఐడీఎస్ఆర్ ప్రాజెక్ట్‌కు చెందిన రీసెర్చ్ అసోసియేట్ ఎస్. కవిరాజు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెరుగు విత్తిన వరి సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు మరియు పంట నిర్వహణ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఎస్బీఐ ఫౌండేషన్ ప్రాజెక్టు ద్వారా అందుతున్న సాంకేతిక సహాయం మరియు ఇన్‌పుట్ మద్దతుతో, వరి సాగులో వ్యయాలు తగ్గి, ఉత్పాదకత పెరిగి, రైతుల ఆదాయం మెరుగుపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళ ఉపాధ్యాయురాలు దుర్మరణం

### పోస్టుమార్టం వద్ద ఉపాధ్యాయురాలకు నివాళులర్పించిన నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గం, అర్వపల్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన నల్గొండ ఉపాధ్యాయులు కల్పన, గీతల మరణం బాధాకరమని రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు.శనివారం మంత్రి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పోస్ట్ మార్టం వద్ద కల్పన,గీతల పార్థివ దేహాలను సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కల్పన ,గీతల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతేకాక ధైర్యాన్ని చెప్పారు. భగవంతుడు కల్పన, గీతల ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకొని నల్గొండ నుండి పాఠశాలకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో కల్పన , గీతలు దుర్మరణం పాలు కావడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి వారి మరణం తీరనిలోటు అని అన్నారు. ఇదే ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు ఉపాధ్యాయులు త్వరగా కోలుకోవాలని, ఇందుకుగాను వారికి మంచి వైద్యం అందించాలని డాక్టర్లతో కోరారు.ప్రజలు రహదారి ప్రమాదాలకు గురికాకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం రహదారి భద్రత లో భాగంగా ప్రజలకు అన్ని రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని మంత్రి అన్నారు. వాహనాలను జాగ్రత్తగా నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, టు వీలర్ నడిపేవారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని , రోడ్డుపై ప్రయాణించేవారు క్షేమంగా వెళ్లి క్షేమంగా ఇంటికి వచ్చేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



### చెలిమితో భావోద్వేగాలనియంత్రణ ఎండి సలీం షరీఫ్, మండల విద్యాధికారి



కోదాడ (మేజర్ న్యూస్ ) కోదాడలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులకు చెలిమి (చిల్డ్రన్స్ హ్యాపీనెస్ త్రో సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ అండ్ మైండ్ ఫుల్ నెస్) పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. పీఎం శ్రీ పాఠశాల కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల భావోద్వేగాల స్థిరత్వం, నియంత్రణకు చెలిమి తోడ్పడుతుందని, ఉపాధ్యాయులు చెలిమి ప్రోగ్రాం తో విద్యార్థుల మానసిక పరివర్తన, విద్యాభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన చెలిమి కోఆర్డినేటర్ పాఠశాల ఉపాధ్యాయులు బడుగుల సైదులు చెలిమి కార్యక్రమ విషయాల పట్ల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినారు. విద్యార్థుల భావోద్వేగాలను ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా అభివృద్ధి చేయవచ్చునని, విద్యార్థుల్లో మానసిక పరివర్తనకు చెలిమి తోడ్పడుతుందని, విద్యార్థుల గైరహాజరు, చదువులో వెనుకబాటుతనం, భయం, ఆందోళన, ఒత్తిడి, దురుసుతనం, క్రమశిక్షణ రాహిత్యం, భావోద్వేగాలను సమయస్ఫూర్తితో ఓపికతో కౌన్సిలింగ్ ద్వారా సున్నిత పరిష్కారం చూపాలని, పాఠశాల, తరగతి గది వాతావరణం విద్యార్థులకు అనుకూలంగా ఉండేటట్లు చూడాలని తెలిపారు . చెలిమి కార్యక్రమాల షెడ్యూల్ ను తరగతి వారిగా, ప్రతివారం పాఠశాలలో ఉపాధ్యాయులు అమలు చేయాలని, విద్యార్థుల మానసిక పరివర్తన సానుకూల దిశలో ఉన్నప్పుడే విద్యాభివృద్ధి, శ్రేయస్సు బాగుంటుందని తెలిపినారు. అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు ఉన్నారు.

## పి ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్...!




మర్రిగూడ, మేజర్ న్యూస్: మండలంలోని ఖుదా బాక్స్ పల్లి గ్రామంలో పిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో కేపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ విజేతగా కేబిపీ బెస్ట్ బడ్డీస్ గెలుపొందడం జరిగింది. ఈ ఒక్క టీం 2024 లో విజేతగా 2025 లో సెమి ఫైనలిస్ట్ 2026 లో మళ్లీ విజేతగా నిలవడం జరిగింది. ఈ యొక్క టీంకు టోర్నమెంట్ నిర్వహించినటువంటి గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి పాండు గౌడ్ గారు షీల్డ్ నగదు బహుమతి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ షబ్బీర్, వార్డ్ మెంబర్లు అరుణ ,వెంకటేష్ నర్సింగ్, గణేష్, మహమ్మద్ అక్రం ,జావిద్, చింతల రామేశ్వరీ, నిరంజన్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, నీల భాస్కర్, నాగరాజు ,జంగయ్య, వెంకటేష్ ,లింగం , మొదటి విజేత టీం సుభాష్, గిరేష్ లింగస్వామి, సురేష్ పాల్గొన్నారు.

### చల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



రాజపేట,మేజర్ న్యూస్: మండలంలోని చల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కె.ఆర్.ఆర్ పౌండేషన్ చైర్మన్ కంచర్ల. రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భీమ గాని రూప చేతుల మీదుగా శనివారం క్రీడాదుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా దాత కె.ఆర్.ఆర్ ఫౌండేషన్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు, విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావలసిన సౌకర్యాల కల్పనలో తన సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్,ఉపసర్పంచ్ సుధాకర్,విద్యాకమిటి చైర్మన్ కవిత,ప్రధానోపాధ్యాయురాలు వసంత, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రాజు,సత్తిరెడ్డి,రమేష్,సుశీల,వీరభద్రం, అమరేందరరెడ్డి, నాందేవ్,వరలక్ష్మి,కృష్ణవేణి,వినయ్ కుమార్, సారంగపాణి, వెంకటేష్,యాదేందర్,రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డీ టీం,బెస్ట్ ఫ్రెండ్స్ యూత్..



నూతనకల్..మేజర్ న్యూస్..సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన గ్రామీణ క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారులకు నిర్వాహకులు బహుమతులు అందచేశారు.కాగామండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో,పీడీఎస్ యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో రెండు వేరు వేరుగా క్రీడలు నిర్వహించారు.ఈ మేరకు పీర్లకొట్టం బజార్ టీం రెండు చోట్ల విజేతలుగా నిలిచారు.రెండుచోట్ల ద్వితియ బహుమతి అందుకున్నట్లు టీం సభ్యులు తెలిపారు.విజేతలకు నిర్వహన కమిటీ తరుపున షీల్డ్ తో పాటు ప్రైజ్ మనీని అందచేశారు.ఈ సందర్భంగా విజేతలకు వచ్చిన రూ.5000 ప్రైజ్ మనీని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గుణగంటి పరమేష్ కు అదించి మానవత్వం చాటుకున్నారు.మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డి టీంను గ్రామస్థులు అభినందించారు.అదే గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పరమేష్ పరిస్థితిని గ్రహించి యూత్ తరఫున 10,000 రూపాయలు నగదును ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా పరమేష్ కు భవిష్యత్తులో కూడా తాము అండగా ఉంటామని కృత్రిమ కాలు ఏర్పాటుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ టీం సభ్యులు పుసుల మహేష్,రేసు మహేష్,వెల్మకంటి గణేష్,శిగ మహేష్,బిక్కి సతీష్,పిల్లి మనోజ్, పులుసు ఉమేష్,కారుపోతుల సాయిమంజున్,బొలగాని ఉదయ్,బొలగాని ప్రణయ్, బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి : ఎస్సై నాగరాజు..



నూతనకల్..మేజర్ న్యూస్..రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్ఐ నాగరాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించి,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తమ వంతు కృషి చేయాలని,ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా అతివేగంగా వెళ్లకూడదని ప్రజలకు సూచించారు.మండల కేంద్రంలో ప్రమాద స్థలాల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రోడ్డు నియమ నిబంధనలు, సురక్షిత గమ్యం చేరడం పట్ల అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జన ఆరోగ్య సమితి సమావేశం



మునగాల మేజర్ న్యూస్: మండల పరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు, వైద్యాధికారి శ్రీశైలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్ పాల్గొని ఆశ కార్యకర్తలకు ఏకరూప చీరల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ తుమ్మ సతీష్, నరసింహుల గూడెం సర్పంచి ఇందిరా నరసయ్య, ఉప సర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన యువనేత నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ మేజర్ న్యూస్:మిర్యాలగూడ పట్టణం లోని రెడ్డి కాలనీకి చెందిన కట్కూరి రామ చంద్రారెడ్డి ఇటీవ లమృతి చెంద డం జరిగింది. పట్టణంలోని నంది పహాడ్ తూడి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహిం చిన దశ దిన కర్మకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు . ఈ సంద ర్భంగా రామచంద్రరెడ్డిచిత్రపటా నికి పూలు ఉంచి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో బండి కృష్ణారెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, శ్రీని వాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపి, బుల్లేట్ ఆనంద్,సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఏర్పాటు



మిర్యాలగూడ(వేములపల్లి) మేజర్ న్యూస్:మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేశారు. పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా బొజ్జ రాజులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని అప్పజెప్పిన పాస్టర్లందరికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవుల అభ్యున్నతికి పాటుపడుతూ క్రీస్తు ప్రేమను ప్రకటించడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పాస్టర్ ఫెలోషిప్ వేములపల్లి మండల ఉపాధ్యక్షులుగా నతానియేలు , కార్యదర్శి తాళ్ల యోహాను , సహాయ కార్యదర్శి పురాణపు ఏలియా , కోశాధికారి జవ్వాజి ఆనంద్ , గౌరవ అధ్యక్షులు తాళ్ల యాకోబు, గౌరవ సలహాదారుడు నర్సింగ్ సామేలు, కార్యవర్గ సభ్యులు సింగం ఫ్రాన్సిస్, గురజాల జాన్ లను ఎన్నుకోన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న గట్టుపీర్ల దర్గా. 11వ వార్షికోత్సవాలు

### ఎంతో పవిత్రమైనది .పూర్వకాలం నాటిది.. పడకంటి జంగయ్య గౌడ్





చింతపల్లి మేజర్ న్యూస్. చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో గత 11 సంవత్సరాలుగా గట్టు పీర్ల దర్గా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రామానికి చెందిన పడకండి .జంగయ్య గౌడ్, ముజావర్ నిరంజన్ తెలిపారు. ఈ దర్గా పురాతనమైనదని, ఎంతో మహిమాణిత్యం గలదని, ఒక పవిత్ర దేవాలయం అని పడకంటి .జంగయ్య గౌడ్, ముజావర్. నిరంజన్ అన్నారు.. 11వ వార్షికోత్సవాల సందర్భంగా దర్గా పరిసరాలను డోజర్ తో చదును చేయిస్తున్నామని వారు అన్నారు. ఇట్టి గట్టు పీర్ల దర్గా ఉరుసు బ్రహ్మోత్సవాలు 21వ తేదీ బుధవారం ప్రారంభమై 23 శుక్రవారం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని వారు తెలిపారు.. 21వ తేదీ బుధవారం రాత్రి 11 గంటలకు గ్రామపంచాయతీ నుండి ఒంటపే గంధ అశేష జన వాయిని మధ్య గంధం ఊరేగింపు చేసుకుంటూ గురువారం 22వ తేదీ ఉదయం దర్గా కొండపై కి చేరుస్తామని వారు తెలిపారు. భక్తులచే కందుర్లు మొక్కుబడులు ఉంటాయని వారు తెలిపారు.మధ్యాహ్నము పగడాల .ముత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.. 23వ తేదీ శుక్రవారం చిరాకులు ఉంటాయని కమిటీ సభ్యులు కలిపారు.. ఇట్టి బ్రహ్మోత్సవాలకు పోలేపల్లి రాంనగర్ తో పాటు సమీప గ్రామాల నుంచి ప్రజలు వచ్చి దిగ్విజయం చేయాలని వారు కోరారు. ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ తో పాటు, పలువురు ప్రముఖులు వస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహణ..



నూతనకల్..మేజర్ న్యూస్..మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జన ఆరోగ్య సమితి (జే ఏ ఎస్) సమావేశాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గాజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆరు ఉప కేంద్రాల పరిధిలో లభించే ఆరోగ్య సేవలు,చేపట్టే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరాల గురించి,ఆరోగ్య కేంద్రంలో సేవల అభివృద్ధికి తగిన సలహాలు సూచనలు తీసుకోవడం జరి గింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, చిల్ప కుంట్ల సర్పంచ్ అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య,మండల వైద్యాధికారి ఆశ్రిత రెడ్డి,సిహెచ్ఓ చరన్ నాయక్,మండల అధికారులు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం..

### గ్రామీణ క్రీడాలను ప్రోత్సహిచడంలో ప్రభుత్వాలు విఫలం..




నూతనకల్..మేజర్ న్యూస్.. మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ప్రగతిశీల యువజన సంఘ (పి వై ఎల్)ఆధ్వర్యంలో సంక్రాతి పండగ సందర్భంగా ఈ నెల 14,15,16 తేదీలలో అమరుల స్మారకార్థం నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం రాత్రి బహుమతుల ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి ఐలయ్య,పార్టీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం అయ్యాయని,క్రీడలలో కులం,మతం,డబ్బు,రాజకీయ జోక్యం ఎక్కువైందని,దీనివలన ఒలింపిక్ క్రీడలలో స్వర్ణ పథకాలు రావడం లేదని,మట్టిలో మాణిక్యలని వెలికితీయటం కోసం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం,ప్రగతిశీల యువజన సంగం ఆధ్వర్యంలో ఘనంగా క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు.నేటి యువతరం డ్రగ్స్,గంజాయి,గుట్కా,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని,క్రమశిక్షణ కలిగి ఉండాలని,ప్రజాసమస్యల పై ప్రశ్నించే గొంతుకగా యువత ఉండాలని,భగత్ సింగ్,రాజ్ గురు,సుక్ దేవ్, జార్జి రెడ్డి, జంపాలా,కోలా శెంకర్,రంగవల్లి, కుమారస్వామి ల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు,ఉదయ్, గిరి,కిరణ్, రంగారెడ్డి,మధు,శ్యామ్,సుభన్, ఉమేష్,అశోక్,భూపాల్ రెడ్డి, రమేష్, లింగయ్య, గౌతమ్, భరత్,మల్లయ్య,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ప్రధాన కార్యదర్శి బంటు బద్రి



నూతనకల్..మేజర్ న్యూస్..మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి లింగంపల్లి ఎక్స్ రోడ్డు నుండి పెదనెమిల గ్రామం వరకు గ్రామ సడక్ యోజన నిధుల ద్వారా జరిగే రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అధికారులను ఆదేశించడంతో రోడ్డును ఎస్ సి ఈ,డి ఈ, ఏఈ లు ఇటీవల పరిశీలించారు.రోడ్డు పనులు పూర్తి చేయుటకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసినట్లు, వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.గత వర్షాకాలంలో రోడ్డు చాలా ఇబ్బందిగా మారిన తరుణంలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో కంకర,మట్టి పోయించి గ్రామ ప్రజలకు ఇబ్బందిని కలగాకుండా చేశారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి అధికారులకు తెలియజేయడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు

# పెరటి  కోళ్ల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి సాధ్యం

**-జాతీయ మాంస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బసవ రెడ్డి -జాలలో మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ**



రాజపేట,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతంలోని మహిళలు పెరటి కోళ్ల పెంపకం చేస్తే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జాతీయ మాంస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. బసవ రెడ్డి అన్నారు. మండలంలో జాల గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ మాంస పరిశోధన సంస్థమరియు పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభ్యున్నతి కోసం ఉచితంగా పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. బసవారెడ్డి మాట్లాడుతూ. గ్రామీణ మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించడానికి పెరటి కోళ్ల పెంపకం దోహదం చేస్తుందని ఇలాంటి కోళ్ల పెంపకానికి గ్రామీణ మహిళలు ముందుకు రావాలన్నారు, గ్రామీణ ప్రాంత మహిళల అభ్యున్నతి కోసం తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. పెరటి కోళ్ల ద్వారా వచ్చే గుడ్లు మార్కెట్లో విక్రయించుకుంటే కుటుంబానికి ఆర్థిక లాభాలు వస్తాయన్నారు. భువనగిరి పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే రమేష్ మాట్లాడుతూ.గ్రామీణ మహిళలు పెరటి కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని మరియు చిన్న పిల్లలు మహిళలు మరియు వృద్ధులు పోషకాహారం మాంసము మరియు గుడ్లు తీసుకోవడం వలన పెరుగుదల మరియు ఆరోగ్యం గా ఉంటారని చెప్పారు. 51మంది మహిళలకు 20 కోళ్లను,20 కిలోల దాణ,51నీటి తొట్టెలు మరియు 51దాణ తొట్టెలు ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి,జాల గ్రామ సర్పంచ్, గంధమల్ల నవనీత నర్సింలు ,కొత్త జాల సర్పంచ్ ఠాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్,ఉపసర్పంచులు కొల్లూరి లావణ్య,ఠాకూర్ ధనరాజేసింగ్,పశు వైద్య సిబ్బంది రవి,సిద్దులు,శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక



చౌటుప్పల్, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని బజరంగ్ దళ్ కార్యకర్తలు శనివారం భాజపా శాసనసభ్యులు రాజాసింగ్ ను వారి నివాసంలో కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా రాజాసింగ్ తో బజరంగ్ దళ్ జిల్లా కో కన్వినర్ గోగు రవి గోరక్షణ, ధర్మ పరిరక్షణ విషయాలపై చర్చించారు.మండలం చేస్తున్నా గోవుల పట్టివేత పై వారికీ తెలిపారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ కార్యకర్తలను అభినందించారు.కార్యక్రమంలో చింతల హేమంత్, గోపనబోయిన నరేష్, సంతోష్, మలిగే ఉదయ్, ఇమ్మడి ఈశ్వర్, బొబ్బిళ్ల సాయి, గుండెబోయిన బాలు, గుండెబోయిన ప్రణయ్, పాక ప్రవీణ్, గుండె బోయిన అశోక్, అభిలాష్, ధర్మ, జోగేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు కలిసి రావాలి : సీఈవో శ్రీనివాసరావు






నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :    సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో, ఎంఈఓ, పిడి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ నెల 17వ నుంచి సీఎం కప్ పోటీలు జిల్లాలో ఘనంగా ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలని ఎంపీడీవోస్ ఎంఈఓ పి డి లను కోరారు.పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, వసతులు, తాగునీరు, వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలని అన్నారు.శాంతిభద్రతల పరంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశం కల్పించాలన్నారు. సీఎం కప్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ విభాగాలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, ఎంపీడీవోలు, ఎంఈవోలు పిడి లు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల్లో బీజేపీ 6వ వార్డు అభ్యర్థిరాలిగా ఆలే శ్రీలత



చౌటుప్పల్, మేజర్ న్యూస్: శనివారం చౌటుప్పల పురపాలిక ఎన్నికల వార్డుల వారి జాబిత విడుదల చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనత పార్టీ నుండి 6వ వార్డు జనరల్ మహిళ కేటాయించగా, వార్డు అభ్యర్థురాలిగా ఆలే శ్రీలత-చిరంజీవి బరిలో నిలిచారు.జరిగే పురపాలిక ఎన్నికలల్లో ఆశీర్వాదించాలని ఆమె కోరారు.

## హైద్రాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవే పై పొట్టు పొట్టు ట్రాఫిక్

**- సంక్రాంతి పండగ ముగించుకుని తిరుగు పయనమైన ప్రజలు.....**

**-రద్దీ నేపద్యంలో పోలీసుల ట్రాఫిక్ ఆంక్షలు.!**



నల్లగొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్...వాహనాల రద్దీ నివారణకై ట్రాఫిక్ డైవర్ట్ చేస్తు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గుంటూరు నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు మిర్యాలగూడ, కొండమల్లేపల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు అవకాశం కల్పించారు. నల్గొండ నుంచి హైదరాబాద్ వెళ్ళే వాహనాలు మునుగోడు,నారాయణ పూర్ మీదుగా మళ్ళింపు చేశారు. విజయవాడ నుంచి హైద్రాబాద్ వెళ్లే బారీ వాహనాలు కోదాడ వయా హుజూర్ నగర్,మిర్యాలగూడ,చింతపల్లి,మాల్ మీదుగా దారి మళ్లింపు చేసినప్పటికీచిట్యాల (మం) పెద్దకాపర్తి వద్ద ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. చిట్యాల వద్ద వాహనాలను రామన్నపేట, వలిగొండ, భువనగిరి మీదుగా దారి మళ్లించిన పోలీసులు తెలిపారు.సంక్రాంతి పండక్కి ఈసారి రికార్డు స్థాయిలో ఏపీకి వెళ్లినట్టు పోలీసుల అంచనావేశారు.కోడి పందాలు చూసేందుకు తెలంగాణ నుంచి కూడా పెద్ద ఎత్తున ఏపీకి వెళ్లినట్టు తెలుస్తోంది.

## ఘనంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం



సూర్యాపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శనివారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రములు అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూలవిరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున దంపతులు స్వామివారి కళ్యాణాన్ని ఆసాంతం తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ మాట్లాడుతూ 2026 ఆంగ్ల సంవత్సరము నుండి ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెళ్ళికాని యువతీ యువకులు ఈ కళ్యాణంలో పాల్గొన్నట్లయితే శీఘ్రముగా కళ్యాణము జరిగి ఒక ఇంటి వారు అవుతారని తెలిపారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు బేలిదే అశోక్, సహాయ కార్యదర్శిలు దేవరశెట్టి సోమయ్య, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, మోదుగు లక్ష్మారెడ్డి, కర్నాటి సూర్య కళ, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ, ప్రొద్దుటూరు విజయలక్ష్మి, మంత్రాల పద్మ, అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు....ప్రజల కష్టాలను తీర్చడమే మా ప్రథమ ప్రాధాన్యత



మునుగోడు మేజర్ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్  సర్పంచ్ చొరవతో ప్రజలకు దుమ్ము కష్టాల నుండి విముక్తి మునుగోడు,మేజర్ న్యూస్:ప్రజల కష్టాలను తీర్చడమే మా ప్రథమ ప్రాధాన్యత అని  మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మునుగోడు మండల కేంద్రంలో ఎంతో కాలంగా నెలకొన్న దుమ్ము సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో గ్రామ ప్రజల కోరిక మేరకు, నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై వాహనాలు వెళ్తున్నప్పుడు విపరీతంగా దుమ్ము లేచి, ప్రజలు మరియు స్థానిక వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను గమనించి తక్షణమే స్పందించామన్నారు. సాధారణ పారిశుద్ధ్య పనుల ద్వారా రోడ్డుపై పేరుకుపోయిన మట్టి పూర్తిగా తొలగిపోకపోవడాన్ని గుర్తించి ప్రత్యేకంగా రోడ్ క్లీనింగ్ యంత్రాన్ని స్వీపింగ్ మెషీన్ అద్దెకు తెప్పించమన్నారు. ఈ యంత్రం ద్వారా రోడ్లపై ఉన్న దుమ్ము, మట్టిని పూర్తిగా తొలగించడంతో వాహనదారులు, బాటసారులు మరియు ముఖ్యంగా దుకాణదారులకు పెద్ద ఉపశమనం లభించిందన్నారు.దీంతో ప్రజల హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు మెయిన్ రోడ్డు  అద్దంలా మెరుస్తోందని, ప్రజల ఆరోగ్యం మరియు సౌకర్యంపై సర్పంచ్  చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు.

## దూది వెంకటాపురం మాజీ సర్పంచ్ మృతి

రాజపేట, మేజర్ న్యూస్:మండలంలోని దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వస్పురి నర్సయ్య ( 80) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.వస్పురి నర్సయ్య దూది వెంకటాపురం గ్రామానికి 1995 సంవత్సరం నుండి 2000 సంవత్సరం వరకు సర్పంచ్ గా వ్యవహరించి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకా  చుట్టాడు. నరసయ్య మృతితో వెంకటాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నరసయ్య అంతిమయాత్రలో  బంధుమిత్రులు, వివిధ రాజకీయపక్షాల నేతలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్కంఠ కు తెర మున్సిపల్ వార్డులు, చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు

## జీవో జారీ చేసిన ప్రభుత్వం ఆశావాహుల్లో హడావుడి మున్సిపాలిటీల్లో పెరిగిన రాజకీయ వేడి పీఠాల కోసం వ్యూహం

సూర్యాపేట ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్యాపేట (జనరల్)కోదాడ (జనరల్ మహిళ )తిరుమలగిరి (జనరల్ )నేరేడుచర్ల (జనరల్ )హుజూర్నగర్ (బిసి జనరల్ ). జిల్లాలోని మున్సిపాలిటీల్లో వార్డులతో పాటుగా చైర్మన్ల రిజర్వేషన్ లు ఖరారయ్యాయి. సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల, తిరుమలగిరి, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట మున్సిపాలిటీ లు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల్లో మొత్తం 141వార్డులు ఉన్నాయి. వీటితో పాటుగా మున్సిపల్ చైర్మన్ల కు సంబంధించిన రిజర్వేషన్ లు ఖరారయ్యాయి. కంగుతిన్న ఆశావాహులు జిల్లాలో వార్డులతో పాటు చైర్మన్ ల రిజర్వేషన్ లు ఖరారయ్యాయి. కొన్ని మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ కు చెందిన ఆశావాహులకు గట్టి దెబ్బ తగిలింది. ఊహించుకుంది ఒకటైతే రిజర్వేషన్ మరోలా రావడం తో కంగుతిన్నారు. వార్డుల్లోనే కాదు ఏకంగా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని కలలు కన్న సూర్యాపేట, తిరుమలగిరి, నేరేడుచర్ల, కోదాడ మున్సిపాలిటీల్లో జనరల్ కావడం తో ఆశావాహుల్లో నైరాశ్యం నిండుకుంది. కౌన్సిలర్, చైర్మన్ ల పదవుల కోసం ఏంతో ఆశతో ఉన్న వారికి రిజర్వేషన్ లు కలిసిరాక పోవడం తో అసహనం వ్యక్తం చేస్తున్నారు. పీఠాల కోసం వ్యూహాలు..మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల అనంతరం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు ఉంటాయని అంతా భావించారు కానీ అనూహ్యంగా మున్సిపల్ ఎన్నికలు తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలైంది. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. పంచాయతీ ఎన్నికలకు పార్టీలకు సంబంధం లేకుండా గుర్తులు కేటాయించగా ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు కేటాయించే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రధాన పార్టీల నాయకులు కార్యకర్తలతో సన్నాక సమావేశం నిర్వహించారు .మున్సిపల్ చైర్మన్ తో పాటు వార్డు స్థానాలు కైవసం చేసుకునేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నారు. మూడు మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య పోటీ నెలకొనే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాలో రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నియోజకవర్గ స్థాయిలో పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎలాగైనా పీఠాలను కైవసం చేసుకునేందుకు పదును పెడుతున్నారు. ఒక్కో పార్టీలో చైర్మన్ పదవి కోసం ఇద్దరు ముగ్గురు ఆశావాహులు ఆసక్తి చూపుతున్నారు.సూర్యాపేట 48వార్డులు 1వ వార్డు -ఎస్టీ 2వ వార్డు -బిసి 3వ వార్డు - ఎస్సి 4వ వార్డు - జనరల్ మహిళ5వ వార్డు -ఎస్టీ మహిళ6వ వార్డు - జనరల్7వ వార్డు -ఎస్సి 8వ వార్డు - ఎస్సి మహిళ9వ వార్డు - జనరల్ మహిళ10వ వార్డు -జనరల్11వ వార్డు -బిసి మహిళ12వ వార్డు - బిసి 13వ వార్డు -ఎస్టీ మహిళ14వ వార్డు - బిసి 15వ వార్డు - బిసి మహిళ16వ వార్డు - జనరల్17వ వార్డు -బిసి మహిళ18వ వార్డు - జనరల్19వ వార్డు -ఎస్సి 20వ వార్డు - జనరల్ మహిళ21వ వార్డు - ఎస్సి మహిళ22వ వార్డు - జనరల్ మహిళ23వ వార్డు - జనరల్ మహిళ24వ వార్డు - జనరల్25వ వార్డు - జనరల్ మహిళ26వ వార్డు - జనరల్ మహిళ27వ వార్డు - జనరల్ మహిళ28వ వార్డు -ఎస్సి 29వ వార్డు - జనరల్ మహిళ30వ వార్డు - ఎస్సి మహిళ31వ వార్డు - జనరల్32వ వార్డు - ఎస్టీ 33వ వార్డు - జనరల్34వ వార్డు - బిసి 35వ వార్డు - జనరల్ మహిళ36వ వార్డు - బిసి మహిళ37వ వార్డు - జనరల్38వ వార్డు - జనరల్39వ వార్డు - బిసి మహిళ40వ వార్డు - జనరల్41వ వార్డు -బిసి 42వ వార్డు - జనరల్43వ వార్డు -బిసి మహిళ44వ వార్డు - జనరల్ మహిళ45వ వార్డు - జనరల్ మహిళ46వ వార్డు - జనరల్ మహిళ47వ వార్డు -బిసి 48వ వార్డు -బిసి

## రైతులు యూరియా బుకింగ్ ను మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి : చింతపల్లి వ్యవసాయ అధికారి .శ్రావణ కుమారి

చింతపల్లి మెజార్ న్యూస్ .:యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణం ల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేదు. రైతులు వారికి అవసరం అయిన యూరియాను ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అనే ఆన్లైన్ యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకోవచ్చు అని వ్యవసాయ అధికారి పి. శ్రావణ్ కుమారి అన్నారు.. రైతులు వారికి ఉన్న సాగుభూమి ప్రకారం యూరియా తీస్కోవచ్చు. కౌలు రైతులు భూమి యజమాని వివరాలు నమోదు చేసి తద్వారా యూరియా పొందవచ్చు .రైతులు తమ ఇంటి నుంచే మొబైల్ లో యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా ను బుక్ చేసుకోవచ్చు. రైతులు యాప్ లో తమకు నచ్చిన డీలర్ ని ఎంచుకుని బుక్ చేసుకునే అవకాశం ఇచ్చింది. బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుంది.. ఐడి తో పాటు, రైతు పాసుబుక్, ఆధార్ తీసుకుని బుక్ చేసుకున్న డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చు. మొబైల్ లో ప్లే స్టోర్ నుంచి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో రైతు పాసుబుక్ నంబర్ నమోదు చేస్తే ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబర్ కి ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేసిన తర్వాత రైతుల భూమి విస్తీర్ణం, పంటల సాగు వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా బుక్ చేసుకోవచ్చు అనేది కనిపిస్తుంది. ఫార్మర్ రిజిస్ట్రీ : కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందటానికి ఫార్మర్ రిజిస్ట్రీ అనేది చేయించుకోవాలి.. పీఎంకిసాన్ 0అమౌంట్ పడటం కోసం ఫార్మర్ రిజిస్ట్రీ అనేది తప్పనిసరి..ఓకే ఐడి తో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతా లోకి వస్తుంది.. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తో స్పష్టమైన గుర్తింపు రావడం వలన మోసాలు తగ్గుతాయి.. రైతు గుర్తింపు కార్డు కోసం అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు నంబర్,ఆధార్ కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్.. ఫార్మర్ రిజిస్ట్రీ వ్యవసాయ అధికారుల వద్ద, లేదా మీసేవ వద్ద చేయించుకోవాలి.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం పట్టణలోని స్థానిక అమరవీరుల భవనంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ లో పోరాటం చేస్తారని,వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలక వర్గంపైఒత్తిడి తీసుకువచ్చి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా సుపరిపాలన కమ్యూనిస్టులు అందిస్తారని అన్నారు. గతంలో సిపిఎం తరపున ఎన్నికైన కౌన్సిలర్లు నీతిగా,నిజాయితీగా పాలన కొనసాగించారని గుర్తుచేశారు.ఈ ఎన్నికల్లో కలిసివచ్చే లౌకిక పార్టీలను కలుపుకొని 5 మున్సిపాలిటీలలో పోటీ చేస్తామన్నారు.పార్టీ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు , జిల్లా కమిటీ సభ్యులు ఒట్టేపు సైదులు, దుగ్గి బ్రహ్మ,



పాండు నాయక్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, బాలు నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం, శీను,రేపాకుల మురళి, తురక వీరయ్య,చిన్నం వీరమల్లు,యలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ జిల్లా నాయకుడు పాశ వెంకటనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పాశం వీరబాబు,మీసాల వీరబాబు , పంగా వెంకటి,దుగ్గి వేణు,ఇంటి తిరపయ్య, చింతకాయల మల్లయ్య, ఉప్పతల్ల గోవిందు పాల్గొన్నారు.

## పాండునాయక్ మృతదేహానికి నివాళులర్పించిన నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ మేజర్ న్యూస్:పట్టణంలోని ప్రకాష్ నగర్-9 వ వార్డుకు చెందిన భారత రాష్ట్ర సమితి గిరిజన విభాగం నాయకులు రమావత్ బాలు తండ్రి అయిన రమావత్ పాండు నాయక్ (65) అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ప్రకాష్ నగర్ కు చేరుకొని పాండు నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆయిలవెంకన్నగౌడ్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస రావు, మొండికత్తి లింగయ్య, రమావాత్ చంటి నాయక్, తెలుకుంట్ల శేఖర్, ఖాజా, దేశిరాం నాయక్, బావండ్ల పాండు తదితరులు ఉన్నారు.

## మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతా . సర్పంచ్ నల్ల.సుమిత



చింతపల్లి మేజర్ న్యూస్ .మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్ల. సుమిత రఘుమా రెడ్డి ప్రజా సమస్యలపై నీటి సమస్య, పారిశుధ్యం పై. వీధి లైట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచ్ గా అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ అన్ని విధాలా గ్రామానికి సహకరిస్తూ గ్రామ ప్రజల సహకారం తో మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని నల్లగొండ జిల్లాలోనే ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ, వార్డు సభ్యులు.కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల .రఘుమా రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బండారు వెంకటయ్య అంత్యక్రియలో పాల్గొన్న సర్పంచ్



చింతపల్లి మేజర్ న్యూస్. బండారు వెంకటయ్య మృతి బాధాకరమని గోడకొండ్ల సర్పంచ్ కాశిగోని. వెంకటయ్య అన్నారు. ఈరోజు గోడకొండ్ల గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. గ్రామ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## రంగ వెంకమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల-మేజర్ న్యూస్చిట్యాల పట్టణానికి చెందిన శివాలయం కమిటీ ఛైర్మన్ రంగ వెంకటేశ్వర్లు మాతృమూర్తి రంగ వెంకమ్మ వృద్ధాప్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యేతో కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, గుండెబోయిన సైదులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే సీఎం కప్ లక్ష్యం



ఆలేరు, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీల కార్యక్రమంలో భాగంగా ఆలేరు మండలంలో టార్చ్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం,విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ టార్చ్ ర్యాలీలో మండల అభివృద్ధి అధికారి ఎం.సత్యాంజనేయ ప్రసాద్,తహసీల్దార్ ఆంజనేయులు,మండల విద్యాశాఖ అధికారి లక్ష్మి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల,శారీరక విద్య ఉపాధ్యాయుడు మధు తో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పీ.ఈ.టి లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యార్థులు చేతుల్లో టార్చ్ పట్టుకుని,సీఎం కప్ క్రీడలపై అవగాహన కల్పించే నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రీడాప్రేమ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.టార్చ్ ర్యాలీ అనంతరం ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,పీ.ఈ.టి లు,ఉపాధ్యాయులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీఎం కప్ పోటీలను మండల స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు,నిర్వహణ విధానం, బాధ్యతల పంపిణీపై విస్తృతంగా చర్చించారు.సీఎం కప్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామం,ప్రతి పాఠశాల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి,ఎక్కువ మంది విద్యార్థులను పాల్గొనేలా చేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమాన్ని సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు



# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్...జనరల్ మహిళకే...

▶▶ వార్డుల మార్పులు ▶▶ మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యూహాలు ▶▶ మున్సిపల్ రిజర్వేషన్లు ప్రకటన.

నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్.... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి జనరల్ మహిళా స్థానాన్ని కేటాయించారు. అదేవిధంగా ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతో మహిళా సాధికారతకు కీలక అడుగు అంటూ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నల్గొండ మేయర్ స్థానానికి జనరల్ మహిళను కేటాయించడంతో మహిళా సాధికారతకు కీలక అడుగు పడిందంటూ రాజకీయ నాయకులు పేర్కొంటున్నాయి. కోదాడ, మిర్యాలగూడ, చిట్యాల, యాదగిరిగుట్ట, భువనగిరి, మోత్కూర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలో కూడా జనరల్ మహిళ కావడం తో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల చైర్మన్ పదవులు కూడా జనరల్ మహిళ కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో 18 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ రిజర్వేషన్లు ఒకటో వార్డు బీసీ, రెండ వార్డు ఎస్సీ, మూడో వార్డ్ ఎస్సీ మహిళ, నాలుగో వార్డు ఎస్సీ, 5,6,7 వార్డు జనరల్ మహిళ,8 వార్డు బీసీ మహిళ, 9 వ వార్డు ఎస్టి జనరల్, 10 వార్డ్ జనరల్, 11 జనరల్ మహిళ, 12 ఎస్ సి, 13 జనరల్, 14, 15, ఎస్సీ, 16 ఎస్సీ మహిళ, 17వ వార్డు జనరల్ మహిళ, 18 వ వార్డు బీసీ మహిళ, 19, 20, 21 వార్డుల్లో జనరల్ కాగా, 22, 23 బీసీ, 24 బీసీ మహిళ, 25 జనరల్ మహిళ, 26, 27, 28 బీసీ మహిళలకు 29 జనరల్, 30 బీసీ, 31, 32, 33 జనరల్ మహిళ 34 జనరల్, 35 వార్డు బీసీ మహిళ, 36, 37 వార్డు జనరల్, 38 బిసి మహిళ, 39 బీసీ, 40 వార్డు జనరల్ మహిళ, 41 జనరల్, 42 జనరల్ మహిళ, 43, 44 ,45 వార్డులు బీసీలకు కేటాయించారు. 46 వార్డు జనరల్, 47, 48 వార్డులు జనరల్ మహిళలకు కేటాయించారు. నల్గొండ మేయర్ స్థానం కూడా మహిళకే కేటాయించడంతో మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి - తీదేడు గ్రామ సర్పంచ్



చింతపల్లి మెజర్ న్యూస్.ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల. స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం తీదేడు డంపింగ్ యార్డు వద్ద ఉన్న చెత్తను జె.సి.బితో తొలగించారు.అనంతరం మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కోసం కృషి కృషి చేస్తామని తెలిపారు.తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి సాయ శక్తుల కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన. వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి. రమణారావు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావకానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా వైద్య శాఖ అధికారి పుట్ల . శ్రీనివాస్

చింతపల్లి మెజార్ న్యూస్ .ఈరోజు నల్లగొండ జిల్లా వైద్యశాఖ డాక్టర్ .పుట్ల శ్రీనివాస్ గడియాగౌరారం పల్లె దవాఖాన ను ఆకస్మిక తనిఖీ చేశారు..పల్లె దవాఖనలో అందుతున్న వైద్య సేవలు ,మందుల వివరాలు,రిజిస్టర్లు తనిఖీ చేయడము జరిగినది . పిల్లలకు అందుతున్న వ్యాధి నిరోధక టీకాల వివరములను అడిగి తెలుసుకున్నారు.దేవరకొండ డివిజన్ డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ .రాహుల్ , చింతపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్రము మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .శ్రీదేవి ,పల్లె దవాఖాన గడియాగౌరారం ఎమ్ ఎల్ హెచ్ పి . మనీషా, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్, ఏఎన్ఎం ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి -సర్పంచ్ దున్నా శ్రీనివాస్




మునగాల, మేజర్ న్యూస్: ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆశా కార్యకర్తలను,వైద్య సిబ్బందిని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో డాక్టర్ హరినాథ్ అధ్యక్షతన జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు, మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు గ్రామీణ వ్యవస్థలో వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని,వారు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు వైద్యసేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు.ఆశలకు యూనిఫామ్ అనేది ఒక అధికారిక గుర్తింపు అని, యూనిఫాం ద్వారా ప్రజలు ఆశాలను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని,విధి నిర్వహణ సమయంలో ఆశాలు యూనిఫామ్ తప్పక ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్,గ్రామ కార్యదర్శి యలక ఉమారాణి,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎ.యన్.ఎం రాధ,ఆశా కార్యకర్తలు సైదమ్మ, సునీత, శ్రీలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నర్సరీ మొక్కల పెంపకానికి శ్రీకారం-సర్పంచ్ వేమూరి సత్యనారాయణ.



మునగాల మేజర్ న్యూస్: మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో హరితహారం లో భాగంగా 2025 -2026 సంవత్సరం మొక్కల పెంపకం . బ్యాగ్ ఫిల్లింగ్ పనులు శనివారం ప్రారంభించి సర్పంచి వేమూరి సత్యనారాయణ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రజలకు గ్రామాలకు ఉపయోగపడే ఏ పనినైనా పూర్తిస్థాయిలో నిర్వహించి పూర్తి చేస్తామని అలాగే ప్రస్తుతం హరితహారం లో బాగంగా నర్సరీ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరు తమ పరిసరాలలో పండ్ల మొక్కలను పెంచుకోవాలని. ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని సంరక్షించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. పచ్చిపాల వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ ముత్తయ్య ఉపాధి కూలీలు వన సేవకురాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు ఏక రూపు దుస్తులు పంపిణీ



మునగాల మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ఆశ వర్కర్లకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, ఆశ కార్యకర్తలు గ్రామీణ వ్యవస్థలో వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్య భూమిక పూజిస్తున్నారని, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక శర్ధా పెట్టాలని ఆశ వర్కర్లని కోరారు, ఆశలకు యూనిఫామ్ అనేది ఒక అధికార గుర్తింపు అని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు నెంబర్లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన ఆరోగ్య సమితి సమావేశం



గరిడేపల్లిమేజర్ న్యూస్ గరీడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు మరియు ఉప సర్పంచ్ లను డాక్టర్ వి నరేష్ మరియు సిబ్బంది వారిని సన్మానించడం జరిగింది , తదుపరి గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ , ఉప సర్పంచ్ సంజీవ గారు మరియు వెంకటరాంపురం సర్పంచ్ వెంకటరమణ బుచ్చిబాబు ఉప సర్పంచ్ సైదులు ఆశా కార్యకర్తలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అన్ని జాతీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ బీపీ షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయిస్తూ మందులు ఇప్పియడం జరుగుతుంది అలాగే చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు నిర్దేశించిన విధంగా టీకాలు ఇస్తున్నామన్నారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్దేశించినటువంటి లక్ష్యాలను సాధిస్తున్నామన్నారు. ఈ జన ఆరోగ్య సమితి కార్యక్రమం రాయినిగూడెం, తాళ మల్కాపురం ,కాల్వపల్లి, అబ్బిరెడ్డిగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లలో నిర్వహించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ గారు, తాసిల్దార్ స్రవంతి గారు, ఎంఈఓ చైత్రు నాయక్ గారు ,ఎం పి ఓ జాంగిర్ గారు ,హెల్త్ సూపర్వైజర్ ఎన్ .అంజయ్యగౌడ్ గారు,అంగన్వాడి సూపర్వైజర్ ధరణి గారు కవిత, అంజలి మరియు ఆశా కార్యకర్తలు అంజమ్మ ,ఉమా, సైదమ్మ ,కోటేశ్వరి, ఉపేంద్ర హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు అర్పించిన వడ్డెర సంఘం నాయకులు



నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:-నేరడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన వేముల కృష్ణయ్య,వేముల ఎల్లమ్మ భర్త భార్య కలిసి బతుకుదెరువు కోసం ఒరిస్సా రాష్ట్రంకు కూలి పనులకు వెళ్లి బావిలో పడి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న వడ్డెర సంఘం నాయకులు వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి, మరణించిన వాళ్ళ చిత్ర పటాలకు పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు అండ్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి ఆయిలమల్లు,దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు ఇరగదిండ్ల కృష్ణ,జిల్లా కార్యదర్శి గండికోట వెంకటయ్య,ఉపాధ్యక్షుడు వరికుప్పల వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఇరగదిండ్ల వెంకటేష్,యూత్ అధ్యక్షులు వేముల గోవిందు,సహాయ కార్యదర్శి వేముల వెంకట్ రాములు,నేరడుగోమ్ము మండల అధ్యక్షుడు వరికుప్పల రాములు,ఉపాధ్యక్షుడు ఇరగదిండ్ల రాములు,గ్రామ ఉపాధ్యక్షుడు ఇరగదిండ్ల ఎల్లయ్య,యూత్ అధ్యక్షులు ఇరగదిండ్ల బాలరాజ్,గ్రామ ఉపాధ్యక్షుడు వరికుప్పల వెంకటయ్య,గ్రామ సలహాదారుడు వరికుప్పల శ్రీను,గ్రామ కార్యదర్శి కొమిర కొండల్,యూత్ అధ్యక్షుడు యూత్ ఉపాధ్యక్షుడు వరికుప్పల కుమార్ వివిధ పార్టీ నాయకులు స్నేహితులు , బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ(దామరచర్ల) మేజర్ న్యూస్:మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్లమండలంకొండ్రపోల్ బాలాజీ నగర్ తండాలో సంక్రాంతిపర్వదినసందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు శనివారంఎమ్మెల్సీ , ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ , మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడల వల్ల యువతలో స్నేహభావం పెడుతుందన్నారు.ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ సర్పంచ్ హరిత నాగు వార్డు సభ్యులు రామపురం ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



కోదాడ (మేజర్ న్యూస్) కోదాడ లోని కె ఆర్ ఆర్ డీగ్రీ కాలేజీ స్థలం లో నిర్మించనున్న నూతన నవోదయ స్కూల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కె ఆర్ ఆర్ డీగ్రీ కాలేజీ స్థలంలో నిర్మించనున్న నవోదయ స్కూల్ భవనం నిర్మాణానికి శంకస్థాపన సందర్భంగా అధికారులు ముందస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అప్రోచ్ రోడ్లు వేయాలని, శిలాఫలకం తయారు చేయించి అమర్చాలని, స్టేజి, ,శామియానాలు, ప్రోటోకాల్ ఏర్పాట్లు, గ్రౌండ్ చదును చేయించాలని, దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే చే యించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ సూర్యనారాయణ ఇంచార్జ్ డి ఆర్ డి ఏ పీడీ శిరీష,డీపీఓ యాదగిరి, ,డి ఎస్ ఓ మోహన్ బాబు,,తహసీల్దార్ వాజీద్ అలీ,ఎం ఈ ఓ సలీం షరీఫ్,ఆర్ ? బి అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పురపాలిక వార్డుల వారి రిజర్వేషన్లు ఖరారు



చౌటుప్పల్,మేజర్ న్యూస్: పురపాలిక వార్డుల వారి రిజర్వేషన్లు శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కార్యాలయంలో ఖరారు చేశారు. పురపాలిక వార్డుల వారి రిజర్వేషన్లు జాబితను ఆర్డివో వెల్మ శేఖర్ రెడ్డి,పుర కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి విడుదల చేశారు. 1వ వార్డు జనరల్,రెండో వార్డు బీసీ మహిళ,3వ వార్డు జనరల్ మహిళ, 4వ వార్డ్ ఎస్సీ జనరల్, 5వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్ మహిళ,7వ వార్డు జనరల్ మహిళ, 8వ వార్డు జనరల్ మహిళ, 9వ వార్డు బిసి జనరల్, 10వ వార్డు జనరల్ మహిళ, 11వ వార్డు జనరల్, 12వ వార్డు బీసీ జనరల్, 13వ వార్డు బిసి మహిళ, 14వ వార్డు జనరల్ మహిళ, 15వ వార్డు జనరల్ మహిళ, 16వ వార్డు బీసీ మహిళ, 17వ వార్డు ఎస్సీ మహిళ, 18 వ వార్డు ఎస్టి జనరల్, 19వ వార్డు జనరల్, 20వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు.పుర చైర్మన్ జనరల్ మహిళ ఎన్నికల అధికారులు కేటాయించారు.

# వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాం : జిల్లా కలెక్టర్

సూర్యాపేట టౌన్ మేజర్ న్యూస్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సూర్యాపేట, కోదాడ,హుజూర్నగర్,నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డులకు ఆయన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించామని గత ఎన్నికల రిజర్వేషన్ , ఎస్ టి, ఎస్ సి, బి సి జనాభా లెక్కలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య రిజర్వేషన్లను పారదర్శకంగా ప్రకటించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి,



రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, మున్వర్ పాషా, రాజకీయ పార్టీ ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది,హాజరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చెరువుగట్టులో ప్రత్యేక పూజలు






నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు దేవస్థానం ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఆంద్రప్రదేశ్ రాష్ట హైకోర్టు న్యాయమూర్తి సబ్బా రెడ్డి సత్తిని పూర్ణ కుంభం తో స్వాగతం పలికి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేసిన ఆలయ అర్చకులు, దేవాలయ అధికారులు.పాల్గొన్న అధికారులు నార్కెట్ పల్లి తాసిల్దార్ ఎన్ వెంకటేశ్వర్ రావు, చిట్యాల సిఐ కె నాగరాజు, కె. నాగరాజు, నార్కెట్ పల్లి ఎస్ఐ పి విష్ణుమూర్తి, చెరువుగట్టు దేవాలయ ఈవో మోహన బాబు, సెంట్రల్ నజీర్ డిస్ట్రిక్ట్ కోర్టు నల్గొండ వి రాంబాబు, కోర్ట్, నల్గొండ,జగదీష్ సీనియర్ సహాయకులు డిస్టిక్ కోర్ట్, నల్గొండ,కె.వి. తరుణ్ ఆర్ఐ పాల్గొన్నారు

# 20 న జరిగే ఉద్యమ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయండి : డప్పు మల్లేష్




అడ్డగూడూరు: జనవరి 17 (మేజర్ న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలో ఉద్యమ కళాకారుల పోరు దీక్ష గోడ పోస్టర్ ను డప్పు మల్లేష్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్ పాల్గొని గోడ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నటువంటి కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని ఈనెల 20న ఇందిరాపార్క్ వద్ద ఉద్యమ కళాకారుల పోరు దీక్ష కార్యక్రమాన్ని ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న చైర్మన్ అనువోజు వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కావున అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ నెల 20న జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ, బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్, విమలక్క, ఏపూరి సోమన్న, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. డప్పు కళాకారుల సంఘం అడ్డగూడూరు మండల అధ్యక్షులు బాలెల మల్లేష్, బాలెంల పాండు, టీవీ ఎన్ ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బాలెల నరేందర్, బాలెంల సురేష్, పోలేపాక అబ్బులు, మేకల పవన్, బోడ సామెల్ ,ఇటికాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి గ్రామీణ పేదల సంఘం డిమాండ్



చివ్వేంల, మేజర్ న్యూస్.చందుపట్ల గ్రామంలో ఐకెపి సెంటర్లో జరిగిన అక్రమాలు పై విచారణ జరిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ని ఏపీఎం వెంకయ్య కి వారి ఛాంబర్ లో వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు చందుపట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ సన్న వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో సుమారుగా 20 నుండి 30 లారీలు వడ్లు లోడ్లు కొనుగోలు చేశారు కొన్ని లారీలలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్కొక్క లారీ నుండి 15 నుండి 20 క్వింటాల వడ్లను కట్ చేయడం జరిగింది. ఈ విషయం రైతుల అకౌంట్లో డబ్బులు పడ్డ తర్వాత ఐకెపి నిర్వహణను అడగగా మీ వడ్లలో బియ్యం తక్కువ వచ్చాయని పొంతనలేని సమాధానం చెప్పుతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కావున ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి రైతులందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్ రైతులు సురేష్, వెంకటేష్ ,వంశి తదితర రైతులు పాల్గొన్నారుఏపిఎం వివరణ పూర్తిస్థాయిలో విచారణ చేపించి సీసీ , ఐకెపి సెంటర్ నిర్వాహకులు వివికె వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు..

## పవన్ సాయి హాస్పిటల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



అడ్డగుడూర్: జనవరి 17 మేజర్ న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్ ఆధ్వర్యంలో పవన్ సాయి హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి పవన్ సాయి హాస్పిటల్స్ వైద్య సేవలు ప్రజ లు వినియోగించుకోవాలని తెలియజేశారు.పవన్ సాయి హాస్పటల్ అందరిదీ, ప్రతి ఒక్కరు హాస్పిటల్ సేవలను . వినియోగించుకోగలరుఈ కార్యక్రమంలో ఆసర్ల ఫౌండేషన్ చైర్మన్ ఆసర్ల బీరప్ప,కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్,వార్డు మెంబెర్లు రాజశేఖర్ రెడ్డి,గజ్జెల్లి రవి,కళాకారుల మండల అధ్యక్షుడు బాలెంల డప్పు మల్లేష్,మాజీ సర్పంచ్ శ్రీశైలం,దళిత సంఘం నాయకులు గూడెపు నరేష్,మందుల అవిలయ్య,బొడ ఎల్లయ్య, మేకల యాదగిరి,బీసీ సంఘం నాయకులు వరుణ్,సాయి కుమార్,సన్నీ, మహేష్, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు ఉపాధ్యాయులు మృతి, పలువురికి గాయాలు



తుంగతుర్తి మేజర్ న్యూస్‌శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తుంగతుర్తి మండల ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ఇద్దరూ ఉపాధ్యాయులు మరణించగా మిగిలిన వారికి గాయాలైనవి. స్థానికులు చెప్పిన సమాచారం ప్రకారంగా నల్గొండ నుండి తుంగతుర్తి మండలానికి విచ్చేయుచున్న ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న కారు జాజిరెడ్డిగూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో ఈ సంఘటన ఏర్పడింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న కారులో తుంగతుర్తి మండల జి హెచ్ ఎం ప్రవీణ్, రా వులపెల్లి జిహెచ్‌ఎం గీత, అన్నారం జిహెచ్‌ఎం సునీత రాణి, కస్తూరిబా గాంధీ ఏ ఎస్ ఓ కల్పన గలరు. ఈ ఘటనలో తుంగతుర్తి మండల కేంద్రానికి సంబంధించిన కస్తూరిబా విద్యాలయ ప్రత్యేక అధికారి కల్పన అక్కడికక్కడే మరణించడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం హైదరాబాదుకు తీసుకు వెళుతున్న రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీత మార్గ మధ్యలో మరణించడం జరిగింది. మిగతా ఉపాధ్యాయులకు గాయాలు కాగా అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

## హెల్త్ డిపార్టుమెంటు, అంగన్వాడీ సిబ్బందితో సర్పంచ్ సమావేశం



నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:-నేరడుగొమ్ము గ్రామ పంచాయతీ కార్యాలయంలో హెల్త్ డిపార్టుమెంటు,అంగన్వాడీ సిబ్బందితో నేరడుగొమ్ము సర్పంచ్ పులికంటి సుధాకర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. వారికి సర్పంచ్ పలు సూచనలు చేశారు. గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు మందుల పంపిణి, గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాళ్ళకు మందులు పంపిణి చేయాలని సూచన చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను, ఏఎన్ఎం లు,ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు



తుర్కపల్లి, మేజర్ న్యూస్‌తుర్కపల్లి మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన పుల్లెల మంజూష రాణిని శనివారం మండల లో పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మండల స్థాయి విద్యా ప్రమాణాలు పెంచుటకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇతర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిఎస్ జిహెచ్ఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కెతావత్ రవీందర్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ రాంపల్లి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పత్తి బాలమని, చల్ల స్వరూపారాణి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం, లక్కు సుజాత ,ఉపాధ్యాయులు బోళ్ల శ్రీనివాస్ రెడ్డి, భాశెట్టి విష్ణు, భూపతి వెంకన్న ,చింతపండు విజయ్ కుమార్, సి ఆర్ పి లు పెద్దాకుల భాస్కర్, గుబులోతు చందర్, ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస్, నమిత ,జహంగీర్ పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయండి



చిట్యాల– మేజర్ న్యూస్‌కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, కూలీల వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 19 న నల్లగొండ లో జరిపే ప్రదర్శన ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు రైతు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపే జీపు జాబితాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసి, కొత్త చట్టాలను రూపొందించి పెట్టుబడి దారులకు అనుకూలంగా మోడీ సర్కారు పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ పేరుతో జి రామ్ జీ చట్టం, విద్యుత్ సవరణ చట్టం తెచ్చి రైతులకు, కూలీలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు యాదయ్య,పాలమాకుల అర్జున్,జిట్ట స్వామి, పంది నరేష్, నాతి కిరణ్, మెట్టు నర్సింహా,దేశబోయిన నర్సింహా,లడే రాములు,శంభయ్య పాల్గొన్నారు.

## సర్వభాషా కవి సమ్మేళనానికి ఆలేరు కవి తిరునగరి శ్రీనివాస్ ఎంపిక



ఆలేరు,మేజర్ న్యూస్:ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ కవి,రచయిత డాక్టర్ తిరునగరి శ్రీనివాస్ ప్రసార భారతి ఆధ్వర్యంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నిర్వహించనున్న జాతీయ సర్వభాషా కవి సమ్మేళనానికి అనువాద కవిగా ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ జాతీయ స్థాయి కవి సమ్మేళనం జనవరి 19వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ నాంపల్లి లోని డా.సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని తమ అనువాద కవితను సభాముఖంగా వాచించి వినిపించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ భాషలకు చెందిన కవులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రాంత ప్రజలు,సాహితీ అభిమానులు,మిత్రులు,శ్రేయోభిలాషులు డాక్టర్ శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేస్తూ,ఇలాంటి మరిన్ని ఉన్నత స్థాయి గుర్తింపులు పొందాలని ఆకాంక్షించారు.

# కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తా : తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి



తుర్కపల్లి, మేజర్ న్యూస్:పుట్టిన ఊరు రుణం తీర్చేందుకు మండల కేంద్రంలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధతో శాశ్వత సమస్య కు పరిష్కార తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని, తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం తో కలిసి గ్రామంలో కల తిరిగి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. గ్రామ అభివృద్ధి కోసం పార్టీల అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై తోడ్పాటును అందించాలని, రాష్ట్రంలో తుర్కపల్లి మండలాన్ని అగ్రగామిగా నిలిచేందుకు సహాయ సహకారాలు అందించి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడత కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇండ్లపైకి దూసుకురావడం, పంటలను నాశనం చేయడం ,పిల్లలు, వృద్దులను భయభ్రాంతులకు గురి చేయడం, అనేక సమస్యలతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని,ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించే నిర్మూలించే దిశగా గ్రామానికి చెందిన ఆర్టీఐ కమిషనర్ కోరగా ఆయన వెంటనే స్పందించి ఆయన చొరవతో కోతులను పట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కోతులను పట్టే సమయంలో అధికారులు, సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఇలాంటి అవరోధాలు జరగకుండా సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామ అభివృద్ధి ప్రజల భద్రతా శాంతియుత జీవనానికి ఇలాంటి సమస్యల పరిష్కారం అత్యంత అవసరమని ప్రజల సమస్యలపై స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,వార్డు సభ్యులు సోమల్ల కరుణాకర్,కోట భాగ్య లక్ష్మి విజయ్,గుండెబోయిన రమణ రమేష్, కాసరబోయిన కవిత రాజమల్లు,షేక్ నజీర్, పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, నాయకులు కోట సురేష్,కోట జహంగీర్,బండారి శ్రీను, బండారి యాదగిరి,రోయ్యాల మధు, షేక్ షాదుల్ల,పుట్ట మల్లేష్, కశిరబోయిన గోపాల్, ఆవుల శ్రీనివాస్, హిరేకర్ సాయి గణేష్, పెండెం నరేష్,పల్లె వెంకటేష్, జీవిలికపల్లి బాలనర్సింహా, శ్రీనివాస్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు అన్నారు.

## వెనుకతల ఆలయంలో భక్తిశ్రద్ధలతో శనిదేవుని అభిషేకం నిర్వహించిన పాశం గోపాల్ రెడ్డి, అలివేలమ్మ దంపతులు



గుర్రంపోడ్ మేజర్ న్యూస్:వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం వెనుకతల గ్రామంలో వెలసిన శనేశ్వర ఆలయంలో శనివారం చతుర్దశి పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం మరియు చతుర్దశి కలిసి రావడం శని దేవుని ఆరాధనకు అత్యంత ప్రశస్తమైన రోజు కావడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, వెనుకతల మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులు మంద పుష్పలత మరియు శ్రీ సాహితిలతో కలిసి శని దేవునికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అత్యంత మహిమాన్వితమైన వెనుకతల శనేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, స్వామి వారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టం తమ్మారం గ్రామంలో ఎస్పీ నర్సింహ



చింతలపాలెం మేజర్ న్యూస్:-చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మారం గ్రామంలో ఇటీవల జరిగిన దాడి ఘటన నేపథ్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ శుక్రవారం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని, చట్టంపై నమ్మకం కలిగి ఉండాలని సూచించారు. ఘటనకు పాల్పడిన నిందితులపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, వారికి శిక్షలు పడేలా పటిష్టమైన దర్యాప్తు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ప్రతీకార భావంతో పరస్పరం దాడులు చేసుకోవడం వలన సమస్యలు మరింత తీవ్రమవుతాయని, సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ పూర్తి బాధ్యతతో చర్యలు తీసుకుంటోందని, ప్రజలు చట్టంపై విశ్వాసం ఉంచాలని కోరారు. గ్రామంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు సందీప్, పరమేష్, నవీన్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.